జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 28 | జనవరి | 2025 ◆ పేజీలు : 3

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



2 లో...






ప్రజావాణి ఫిర్యాదులు :43
జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

*జగిత్యాల బ్యూరో జనవరి 27 ప్రజా జ్యోతి:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,అదనపు కలెక్టర్, బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధుసుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అడిషనల్ కలెక్టర్, (స్థానిక సంస్థలు) బి గౌతమ్ రెడ్డి

*ధర్మపురి (జనవరి 27) ప్రజాజ్యోతి :*

సోమవారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్, (స్థానిక సంస్థలు)బి గౌతమ్ రెడ్డి ధర్మపురి మున్సిపాలిటీ లో తేదీ : జనవరి 27,25 రోజున ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించినారు.మున్సిపల్ స్టాఫ్ అధికారులతో రివ్యూ మీటింగ్ తీసుకొవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ , మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ , స్టాఫ్,వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి (జనవరి 27) ప్రజాజ్యోతి*



స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వారి దర్శనార్థం వచ్చిన సందర్భంలో ముందుగా దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేసినారు.అనంతరం ప్రదాన దేవాలయం లోగల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని అలాగే అనుబంధ దేవాలయం లలో గల స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చినారు.తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు నంబి నరసింహ మూర్తి,విశ్వనాథ శర్మ ,సాయికుమార్ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి..

*జగిత్యాల జనవరి 27 ప్రజాజ్యోతి:*

పట్టణ మునిసిపల్ కౌన్సిల్ పదవి కాలము ముగిసినందున తెలంగాణ ప్రభుత్వము జగిత్యాల మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ గా లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ను నియమించగా సోమవారం బి. గౌతం రెడ్డి, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయములో స్పెషల్ ఆఫీసర్ గా భాద్యతలు స్వీకరించారు. భాద్యతలు స్వీకరించిన తదుపరి పుష్ప గుచ్చం తో ప్రత్యేక అధికారికి మున్సిపల్ కమిషనర్ బి. చిరంజీవి మరియు మునిసిపల్ సిబ్బంది స్వాగతం తెలిపారు.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**సుల్తానాబాద్,జనవరి 27 ( ప్రజా జ్యోతి ):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. టేబుల్ టెన్నిస్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఏం సంప్రీత్, కోచ్ సత్యనారాయణ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఎంఈఓ రాజయ్య లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, జాతీయ స్థాయి పోటీలు ఫిబ్రవరి 4 నుండి 7వ తేదీ వరకు మధ్య ప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటారని కోచ్ సత్యనారాయణ తెలిపారు. కలెక్టర్ విద్యార్థిని, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, కోచ్ సత్యనారాయణను అభినందించి శాలువాతో సన్మానించారు. విద్యార్థి జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయని, అలాగే రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.

## బిఆర్ఎస్ కు వాసంపెల్లి రాజీనామా

**గోదావరిఖని , జనవరి 27 (ప్రజాజ్యోతి)**



బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు,డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామాను ఆమోదించాలని ఆనంద్ బాబు రాజీనామా లేఖ ను పోస్ట్ ద్వారా పార్టీ అధినేత కేసీఆర్ పంపించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 2001 నుండి నేటి వరకు బి.ఆర్.యస్.పార్టీలో 24ఏళ్లుగా పార్టీ కోసం క్రియాశీలక కార్యకర్తగా పని చేశానని, పార్టీ బలోపేతం కోసం 2002 రామగుండం మున్సిపల్ ఏరియా బి.ఆర్.యస్.పార్టీ యస్.సి. సెల్ అధ్యక్షులుగా 2007లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యస్.సి. సెల్ అధ్యక్షులుగా పలు బాధ్యతలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.దళితులకు రాష్ట్ర పార్టీ గాని,జిల్లా ఆధినాయకత్వం కష్టపడి పని చేస్తున్న సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు ఇప్పటి వరకు సముచిత స్థానం కల్పించకుండా కొత్తగా వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యతను కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.దళితులకు పార్టీ పదవులు నామినేటెడ్ పదవులలో అవకాశాలు కల్పించకపోవడం వల్ల ఆవేదనకు గురై పార్టీకి,ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వివరించారు.

## ఖని లో ఘనంగా తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనవరి 27 (ప్రజాజ్యోతి)**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్ లోని తాజుద్దీన్ బాబా దర్బార్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్,తిరుమల్ నగర్,రమేష్ నగర్ వరకు సందల్ గంధం ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై కోలాటాలు,నృత్యాలతో దర్బార్ లోకి తీసుకువచ్చారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు.

# వైభవంగా లయన్స్ క్లబ్ గవర్నర్ చిదుర సురేష్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27, (ప్రజాజ్యోతి)**



వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ రేకుర్తి కంటి దవాఖాన ఉపాధ్యక్షులు, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదుర సురేష్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మంకమ్మతోట ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిద్దె పెరుమాండ్ల దేవాలయం ప్రాంగణంలోని గోశాలలో పశు గ్రాసం అందజేశారు.అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం సంయుక్త ఆధ్వర్యంలో ఊటూరు గ్రామంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 35 మంది రోగులను ఉచిత కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రేకుర్తి కంటి దవాఖానకు పంపించారు.ఈ కార్యక్రమంలో లయన్ పెద్ది విద్యాసాగర్, మంగళ్య షాపింగ్ మాల్ అధినేత తోడుపునూరి కార్తీక్ ప్రోత్సాహంతో 30 మంది రక్తదానం చేసి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు. సేవకేంద్ర డైరెక్టర్స్ రామిడి శ్రీధర్, లయన్ వేణుగోపాల్, లయన్ తిరుమలేష్ స్వయంగా రక్తదానం చేశారు.అలాగే, లయన్ ఎలుగందుల మునిందర్ నాయకత్వంలో 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 17 మంది ఎయిడ్స్ బాధిత పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ ఆసుపత్రిలో అన్నప్రసాదం పంపిణీ నిర్వహించారు. చిదుర సురేష్ జన్మదిన వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయి. ఈకార్యక్రమంలో లయన్ చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, లయన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, లయన్ కొండ రాంబాబు, లయన్ శివ కాంత్, లయన్ గుడిసే రాజేంద్రప్రసాద్, లయన్ కంభం ప్రసాద్, లయన్ బట్టు వినోద్, లయన్ మెతుకు చైతన్య, డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి, లయన్ సంతోష్, లయన్ పవన్ కుమార్, లయన్ కమటాల రామ్మోహన్, లయన్ కేశవ రెడ్డి, లయన్ శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఎంపిక చేసిన గ్రామాలు కాకుండా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

**చొప్పదండి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం సముచితం కాదన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారని అన్నారు. ఎంపికైన గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరు చేసిన లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం ఆయా శాఖల మంత్రుల సంతకాలు అధికారుల సంతకం లేకుండా మంజూరు చేశారని విమర్శించారు. సంతకాలు లేకుండా మంజూరు పత్రాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిధని అన్నారు. మిగతా గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారో లేదోనని ఆందోళనతో ప్రజలు ఉన్నారని తెలిపారు. గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హత కలిగిన పేర్లను మాత్రమే చదివి ఎంపిక చేయకుండా వదిలేశారని చెప్పారు. అసలు ఎంపిక చేస్తారా లేదా అర్హత లిస్టులో ఉన్న పేర్లకు అందరికీ ఇస్తారా ప్రజలకు తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపిటిసి తోట కోటేష్ ,గొల్ల సునంద గట్టయ్య, మాజీ సర్పంచ్ గుంట రవి, బిజెపి నాయకులు సింగిరెడ్డి భూమారెడ్డి ,నరసింహారెడ్డి, మొగిలి సారయ్య ,దొంతి సారపు సంపత్, ఎడ్ల సురేష్, తాటికొండ కుమార్ , కాదసి అఖిల్, ఒల్లజీ వెంకటేష్, వెంకటరమణారెడ్డి , మేకల రాము , వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం..



**జమ్మికుంట, జనవరి27, ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు భరోసా డబ్బులు సోమవారం రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు..సోమవారం ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంజీవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభత్వం నాలుగు పథకాలు అమలు కోసం ఇల్లందకుంట మండలోని 18 గ్రామలలో భోగంపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి పథకాలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.. గ్రామ సభలో రైతు భరసా కింద ఎంపికైన రైతులకు రైతులు ఖాతాలో రైతు భరోసా డబ్బులు 536 ఎకరాలకు గాను, 238 రైతులకు 32 లక్షల 17వేల 200 రూపాయలు జమ చేసినట్లు పేర్కొన్నారు.. రైతు భరోసా,ఇతర పథకాలు రాని ప్రజలు, రైతులు ఆందోళన చెందొద్దని అర్హులైన అందరికి ప్రభుత్వం పథకాలు అందుతాయని అన్నారు..

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి




**చొప్పదండి, జనవరి 27 ( ప్రజా జ్యోతి ):**

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని ముందుకు పోవాలని ఎస్ ఆర్ ఆర్ పిజి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సోమవారం విద్యార్థులు–లక్ష్యసాధన అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో విజయ సాధించాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గడిచిన కాలం తిరిగి రాదని చెప్పారు. గణితం, సైన్స్, సోషల్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యారంగంలో ఏ విధంగా విజయం సాధించాలన్న అంశాలపై వివరించారు. విద్యార్థులు ఎంపిక చేసుకున్న అంశం సైన్స్ అయిన ఆర్ట్స్ అయినా పూర్తిస్థాయి అవగాహన పొందితే రాణించవచ్చన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, వైస్ ప్రిన్సిపల్ పద్మజ, రత్న రాణి అలివేలు గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ఎన్టీపీసీ బంద్ ను విజయవంతం చేయండీ

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని , జనవరి 27 (ప్రజాజ్యోతి)**

ఎన్టీపీసీ విస్తరణకు భూములను త్యాగం చేసిన భూ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ఎన్టీపీసీ యాజమాన్యం అభిప్రాయ సేకరణ చేపట్టాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.భూ నిర్వసీతులు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అభిప్రాయ సేజరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ లో ముఖ్య భూమిక పోషించిన కాంట్రాక్టు కార్మికులను ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరించిందని,కార్మికుల పిల్లలకు మేరుగైన విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని, రామ గుండంలోని ఎన్టీ పీసీ విద్యుత్ ప్రాజెక్ట్ దేశానికి వెలుగులు అందిస్తున్నప్పటికీ నిర్వాసి తుల కుటుంబాలు మాత్రం చీకట్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాపోయారు, తెలంగాణ స్టేజ్–



2లో చేపట్టే 2,400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం కాలుష్యంగా మారుతుందన్నారు.విలువైన భూములు అందిస్తున్న నిర్వాసితులకు ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభావిత,పునరావాస ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి, మౌలిక వస తులు కల్పించాలన్నారు.కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు.సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.యాష్పాండ్ నిర్మాణం కోసం 600 ఎకరాలను సేకరించేందుకు ఈనెల 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోందని, అంతకుముందుగానే నిర్వాసితులకు కల్పించే ప్రయోజనాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.కుందనపల్లి, మల్యాలపల్లె, అక్బర్ నగర్,బద్రిపల్లె,మొఘల్పహాడ్,మాతంగి కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.లేకుంటే ప్రజాభిప్రాయ సేకరణను బీఆర్ఎ స్ ఆధ్వర్యంలో అడ్డుకుం టామని హెచ్చరించారు.

# దేశానికి అన్నం పెట్టె రైతులు దేశాన్ని ప్రాణంగా ప్రేమించే సైనికులు ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని పొలాస సహస్ర లింగాల దేవాలయం వరకు భక్తులు పాదయాత్ర





**జగిత్యాల, జనవరి 27, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా మండలంలోని పొలాస గ్రామంలో గల సహస్ర లింగాల దేవాలయం వరకు భక్తులు పుష్యమాసం సోమవారం మాస శివరాత్రి సందర్భంగా జగిత్యాల పురానిపేట ఆంజనేయస్వామి ఆలయం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం నుండి పొలాస లో గల సహస్ర లింగాల దేవాలయం వరకు పాద యాత్ర చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని దేశం సుభిక్షంగా ఉండి సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతుల కండ్లల్లో చిరునవ్వులు చూడాలని అలాగే దేశ రక్షణలో ఉన్న సైనికులు చల్లగా ఉండాలని మనకోసం కష్ట పడుతున్న దేశ సైనికుల వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ , భక్తులు పొలాస సహస్ర లింగాల దేవాలయం వరకు సుమారు 300 వందల మంది పాదయాత్ర చేశారు

# టీఎన్జీవి ఏ నూతన 2025 సంవత్సరం డైరీ ఆవిష్కరణ



**జగిత్యాల బ్యూరో జనవరి 27 ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ నూతన 2025 సంవత్సరం డైరీ జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ జిల్లా సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ చేతుల మీదుగా సోమవారం ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవి ఏ అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ఉపాధ్యక్షులు గరిగంటి రవి కోశాధికారి గణేష్ కార్యదర్శి నాగేందర్ రెడ్డి టీఎన్జీవో అధ్యక్షులు కేంద్ర సంఘ నాయకులు ఎలిగేటి రవీందర్ రాజ్ కుమార్ ఆనంద్ పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్ శైలజ సభ్యులు శ్రీనివాస్ బాబు గంగాధర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా లింగార్చన



**ధర్మపురి (జనవరి 27) ప్రజాజ్యోతి :**

సోమవారం రోజు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేదికపై రుద్ర నమకం చమకం, మన్య సూక్తం , లక్ష్మీ సూక్తం పురుష సూక్తం తో మహా లింగార్చన" కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ , మధు రామ శర్మ , పెండ్యాల రాజేష్ శర్మ , కాసర్ల వెంకటరమణ శర్మ , అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ రాజగోపాల్ శర్మ, సాయికుమార్, సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.